ప్రజాశక్తి
శుక్రవారం 11 జులై 2025 5 విజయనగరం

సంగీత కళాశాల ప్రిన్సిపాల్‌గా నాగలక్ష్మి

ప్రజాశక్తి-విజయనగరంకోట

మహారాజ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్‌గా ఎం.నాగలక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాజమండ్రిలోని విజయ శంకర ప్రభుత్వ సంగీతం నృత్య పాఠశాలలో పనిచేస్తున్న నాగలక్ష్మి ఉద్యోగోన్నతిపై ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో కళాశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

భవిష్యత్తును తీర్చిదిద్దేది చదువే

- రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- కలలను సాకారం చేసుకోవాలి : కలెక్టర్ అంబేద్కర్
- ఘనంగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ●విద్యార్థులతో సహపంక్తి భోజనం

పేరెంట్, టీచర్స్ మీట్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి-దత్తిరాజేరు/జామి

చదువు ఎదుగుదలకు దోహదం చేస్తుందని, అభివృద్ధికి మార్గం చూపుతుందని రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. దత్తిరాజేరు మండలం మరడాం జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణం, జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన తల్లితండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశానికి (మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్)కు మంత్రి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్య మన భవిష్యత్తును తీర్చిదిద్దుతుందని అన్నారు. చదువుతోపాటు క్రీడల ద్వారా ఉన్నత స్థానాన్ని సాధించవచ్చునని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు తమకు నచ్చిన రంగంలో ఎదిగేందుకు వీలుగా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు వారికి సంపూర్ణంగా సహకారం అందించాలని సూచించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకొని, ఇక్కడ జూనియర్ కళాశాలను మంజూరు చేసినట్లు తెలిపారు.

అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్, అధికారులు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులు తయారు చేసిన మోడ పిటిఎం సెల్ఫీపాయింట్ వద్ద ఫోటోలు దిగారు. విద్యార్థులతోపాటు పెద్దసంఖ్యలో తల్లితండ్రులు కూడా ఈ సమావేశంలో భాగస్వాములయ్యారు. రంగోలి, టగ్ ఆఫ్ వార్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.మహేష్ పాఠశాల ప్రగతిని వివరించారు. తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు తమ పాఠశాలలో విద్యాబోధన గురించి వివరించారు. తల్లులకు విద్యార్థులు పాదపూజ్యార్చన చేశారు. తల్లుల పేరుతో విద్యార్థులు మొక్కలు నాటారు. విద్యార్థులకు హెల్త్ కార్డులను, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. విద్యార్థులు, తల్లితండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. తరగతుల వారీగా తల్లితండ్రులు, ఉపాధ్యాయులతో భేటీ అయి, తమ పిల్లల చదువుల గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇఓ మోహనరావు, తహ శీల్దార్ పి.విజయ భాస్కర్, ఎంపిడిఒ వైవి రాజేంద్రప్రసాద్, స్కూల్ కమిటీ చైర్మన్ గణపతి, ఎంఇఒలు, క్లస్టర్ ఇన్‌ఛార్జితోపాటు చప్ప చంద్రశేఖర్ తదితర నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న రాష్ట్ర మంత్రి శ్రీనివాస్

కలల్ని సాకారం చేసుకోవాలి : కలెక్టర్

జామి : ప్రస్తుత పోటీ ప్రపంచం లో నిలబడి తట్టుకునేలా విద్యార్థికి

జామి : విద్యార్థి ప్రోగ్రెస్ గురించి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న కలెక్టర్ అంబేద్కర్

ప్రభుత్వం అన్ని రకాలుగా తోడ్పాటునందిస్తుందని, వాటిని అందిపుచ్చుకొని పిల్లలు వారి భవిష్యత్తును సక్రమంగా మలచుకొని కలలను సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. పిల్లల కోసం తల్లి దండ్రుల కొంత సమయాన్ని కేటాయించి వారితో స్నేహపూర్వకంగా మెలగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జామి మండలం కుమరాం కెజిబివిలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని, సాధించే వరకు కష్టపడి చదవి వారి లక్ష్యాలను సాధించాలన్నారు. పిల్లల బాగోగులు , విద్యా ప్రమాణాలు, ఆరోగ్య విషయాలు తల్లిదండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ను ఏర్పాటు చేసిందని తెలిపారు. దీని ద్వారా తమ పిల్లల పై తల్లిదండ్రులకు ఒక స్పష్టత వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం నాణ్యమైన విద్య తో పాటు మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫారం, ఇతర మౌలికవసతులు కల్పిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అంతకు ముందు కలెక్టర్ తరగతి గదుల్లో జరిగిన పేరెంట్ , టీచర్ , స్టూడెంట్ మీట్‌లో కార్యక్రమంలో పాల్గొని తల్లి దండ్రులే, పిల్లలతో ముచ్చటించారు. పిల్లల హోలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్ట్ ను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పిల్లలతో మాట్లాడుతూ బాగా తినాలి, బాగా ఆడాలి, బాగా చదవాలి అని హితవు పలికారు. బి- గ్రేడ్ లో నున్న వారంతా హాఫ్‌యర్లీ పరీక్షలలో ఎ- గ్రేడ్ లోకి రావాలని తెలిపారు. కెజిబివి పాఠశాల ఎస్ఒ కె.గాయత్రి పాఠశాల ప్రగతిని వివరించారు.

ఉత్సాహంగా పోటీలు

ఈ సందర్భంగా తల్లులకు, తండ్రులకు వేర్వేరుగా పోటీలు నిర్వహించారు. కలెక్టర్ టగ్ ఆఫ్ వార్‌లో పాల్గొని అందరిలో ఉత్సాహాన్ని రేకెత్తించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు, తల్లి దండ్రులతో కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. అంతకుముందు ప్రిన్సిపల్ జ్యోతి విద్యార్థులు, తల్లి దండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. బడిఈడు పిల్లలు బడి బయట లేని గ్రామంగా తీర్చి దిద్దడానికి తోడ్పాటు నందిస్తామని ఈ ప్రతిజ్ఞ సారాంశం. అమ్మ పేరుతో మొక్కను తల్లి దండ్రుల సమక్షంలో పిల్లలతో పాఠశాల ఆవరణలో నాటించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదిలక్ష్మి, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్ పర్సన్ బాగాలతల్లి, ప్రిన్సిపాల్ జ్యోతి, ఎంఇఒ జయశ్రీ, గంగరాజు, ఎంపిడిఒ అప్పల నాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టగ్‌ఆఫ్ వార్ ఆడుతున్న కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

అభివాదం చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు బేసిక్ వేతనం రూ.21వేలు ఇవ్వాలి

12 అర్ధరాత్రి నుంచి నిరవధిక సమ్మె

జయప్రదం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం పిలుపు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మున్సిపల్ కార్పొరేషన్లు, నగర పంచాయతీల్లో తాగునీరు, పర్యావరణం, స్ట్రీట్ లైట్, రెవెన్యూ, తదితర విభాగాల్లో పనిచేస్తున్న ఇంజినీరింగ్, నాన్ పిహెచ్ కార్మికులకు బేసిక్ వేతనం రూ.21 వేలు, టెక్నికల్ వేతనం రూ.24 500 ఇవ్వాలని కోరుతూ ఈనెల 12 అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల చేస్తున్న నిరవధిక సమ్మెకు ప్రజలు , కార్మిక ఉద్యోగ,ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.జగన్మోహన్‌రావు పిలుపునిచ్చారు. కెఎల్‌పురంలోని ఎన్‌పిఆర్ భవనంలో గురువారం ఎస్. రామనాయుడు అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జగన్మోహన్రావు మాట్లాడుతూ 2023 డిసెంబర్ 26నుంచి జనవరి 10 వరకు 17 రోజులు సమ్మె జరిగిందని, ఆ సందర్భంగా అప్పటి మంత్రివర్గం, సంబంధిత అధికారులతో రాతపూర్వకంగా జరిగిన ఒప్పందాలకు నేటికీ జీవోలు ఇవ్వలేదని అన్నారు. ఆప్కాస్‌లో ఉద్యోగి అని నమోదు కావడంతో తల్లికి వందనంతో సహా సంక్షేమ పథకాలు ఏమీ అమలు కావడం లేదని, ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండానే 60 ఏళ్లకు రిటైర్మెంట్ చేస్తున్నారని, మరణించిన, రిటైర్ అయిన వారి బిడ్డలకు ఉపాధి కల్పించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. థర్డ్ పార్టీ కార్మికులకు జీతాలు ప్రతినెలా 10వ తేదీలోపు చెల్లించాలని, పండగ ,జాతీయ సెలవు దినాలు, సిక్, క్యాజువల్ , లీవులు ఇవ్వాలని డిమాండ్ చేవారు. గత 65 రోజుల రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు తమ యొక్క నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం చర్చలతో కాలయాపన చేస్తుందని, జులై 3 న జరిగిన చర్చల్లో సంబంధిత మంత్రి డాక్టర్ పి.నారాయణ 4 రోజుల్లో వేతనాలు పెంపుపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారని, ఆ మాట ప్రకారం వెంటనే వేతనాల పెంచుతూ జీవో ఇవ్వాలని కోరారు. లేదంటే జూలై 12న అర్ధరాత్రి నుంచి నిరవధిక సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి శంకర్రావు మాట్లాడుతూ పట్టణ ప్రజానీకం పై చెత్త పన్ను ,ఇంటి పన్ను, కొళాయి పన్ను, విద్యుత్‌ఛార్జీలు, ఖాళీ స్థలాలపై పన్ను వేసి భారీగా ప్రభుత్వం వసూలు చేస్తుందన్నారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సర్వీస్ అందిస్తున్న ఇంజినీరింగ్, నాన్ పి హెచ్ కార్మికులకు జీతాలు పెంచకుండా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఐద్వా జిల్లా కార్యదర్శి పి. రమణమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సుధారాణి, అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వి.లక్ష్మీ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి. రమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో వారు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తామని ప్రకటించారు. సమావేశంలో యూనియన్ నాయకులు సుంకరి రాజు, ఆదినారాయణ, భాస్కరరావు, రాంబాబు, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు 14మంది ఎంపిక

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈనెల 12, 13వ తేదీలలో విశాఖపట్నంలో రైల్వే స్టేడియంలో జరగబోవు 6వ రాష్ట్ర సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్టు 14మందితో ఎంపికైంది.బాలుర జట్టులో ఎ.మహేష్, ఎస్. విశాల్, పి.దుర్గాప్రసాద్, కె. హేమేష్ వర్ధన్, కె.కట్యేష్ వర్ధన్, ఎ.యశ్వంత్, వై.రేవంత్, కె.గౌతమ్ గణేష్, బి.సచిన్ ఉన్నారు. బాలికల జట్టులో బి.మైథిలి, ఎం.ఝాన్సీ, ఎన్.దేవకీ, కె.వేణుమాధవి, వి.ఝాన్సీ ఎంపికయ్యారు. ఎంపిక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డోల మన్మధ కుమార్ , జిల్లా బాక్సింగ్ అధ్యక్షులు గరే శ్రీనివాస్ , జిల్లా సెక్రెటరీ ఇందుకూరి అశోక్ రాజు , ఆర్గనైజర్ సెక్రెటరీ ఎస్ఇ రాజు, జిల్లా శాప్ కోచ్ బి ఈశ్వర్ పాల్గొన్నారు..

నేడు డయల్ యువర్ డిపిటిఒ

ప్రజాశక్తి-విజయనగరం కోట

శుక్రవారం సాయంత్రం 4గంటల నుంచి 5వరు డయల్ యువర్ డిపిటిఒ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి వి.వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ప్రయాణికులకు ఎటువంటి సమస్యలున్నా 99 59 22 56 04 నెంబరుకు ఫోన్ చేసి తెలియజేయవచ్చునని పేర్కొన్నారు.

డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా

ప్రజాశక్తి -కంటోన్మెంట్

డ్రోన్ కెమెరా ద్వారా అసాంఘిక కార్యకలాపాల పట్ల నిఘా ఉంచామని విజయనగరం రూరల్ సిఐ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. గురువారం జమ్ము నారాయణపురం, పడాలపేట, వైయస్సార్ నగర్, పోర్ట్ సిటీ స్కూలు వెనుక అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించేందుకు డ్రోన్ ద్వారా పరిశీలించారు. గుర్తించిన వ్యక్తులను తనిఖీ నిర్వహించి విచారించారు. ఈ విధంగా ప్రతిరోజు తనిఖీ నిర్వహించి అనుమానాస్పద వ్యక్తుల అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను పట్టుకుని తగు చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.

నేడు పలు ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్ సబ్ స్టేషన్ పరిధిలోగల 11కెవి బాలాజీ మార్కెట్ ఫీడర్ నిర్వహణ పనుల నేపథ్యంలో పలు ప్రాంతాలకు విద్యుత్తు అంతరాయం కలుగుతుందని ఆశాఖ ఇఇ పి.త్రినాధరావు తెలిపారు. కనపాక, సంజీవయ్య కాలనీ, కెఎల్ పురం, భవాని నగర్, బిసి కాలనీ, ఆర్టీవో ఆఫీస్, సాయి లలిత నగర్, సాయి కీర్తన నగర్, ద్వారపూడి రోడ్డు, కోయి నగర్ విద్యుత్ నిలుపుదల చేస్తామని తెలిపారు.

తిరుగు ప్రయాణంలో తప్పని తిప్పలు

ప్రజాశక్తి-విజయనగరం కోట

సింహాచలం గిరి ప్రదక్షణకు వెళ్లిన భక్తులకు తిరుగు ప్రయాణంలో కూడా తిప్పలు తప్పలేదు. గురువారం సింహాచలం నుంచి విజయనగరం ఆర్టీసీ డిపోకు చేరుకున్న ప్రయాణికులు తమ స్వగ్రామాలకు వెళ్లేందుకు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తగినన్ని బస్సులు లేకపోవడం, వచ్చిన బస్సుల్లో కిక్కిరిస్తూ ఒకరినొకరు తోసుకుంటూ ఎక్కారు. వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బందులు పడ్డారు.

ఆర్‌టిసి కాంప్లెక్సులో బస్సు వద్ద నెలకొన్న రద్దీ

మధ్యవర్తిత్వం మంచి ప్రక్రియ : జిల్లా జడ్జి

ప్రజాశక్తి-విజయనగరం లీగల్

న్యాయవాదులో శిక్షణలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత

సమస్యల పరిష్కారానికి మధ్యవర్తిత్వం మంచి ప్రక్రియ అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం బబిత అన్నారు. జాతీయ న్యాయ సేవా సంస్థ సూచన మేరకు జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణప్రసాద్ ఆధ్వర్యాన గురువారం మధ్యవర్తిత్వం ప్రయోజనాలపై న్యాయ వాదులకు వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శిక్షణ జిల్లా జడ్జి బబిత మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా ఇరువర్గాల పరస్పర చర్చలు జరిపి సమన్వయం తో అంగీకారం తో సమస్యలు శాశ్వత పరిష్కారం పొందే మంచి ప్రక్రియ అని అన్నారు. అనవసరంగా కోర్టుల్లో కేసుల విచారణ జరిపి ఎప్పుడో వచ్చేతీర్పు కన్నా పరస్పర చర్చలు జరిపి సమన్వయం చేసుకుని పొందే పరిష్కారం అన్ని విధాలుగా మేలు జరుగుతుందని వివరించారు. ఇందుకు న్యాయ వాదులు, కక్షిదారుల సహకారం పాత్ర ముఖ్యమని అన్నారు. మధ్యవర్తిత్వం ప్రయోజనాలపై కేరళ రాష్ట్ర హైకోర్టు చెందిన అనుభవజ్ఞులు పివి సురేష్, విపి తంకచన్ లు మధ్యవర్తిత్వం ప్రయోజనాలు, విధి విధానాలను సంక్షిప్తంగా విశ్లేషించారు. ఈ మధ్యవర్తిత్వం ద్వారా ఇరువర్గాల పరస్పర చర్చలు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరిష్కారంతో మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. తద్వారా న్యాయ స్థానాలపై ఒత్తిడి తగ్గి కేసుల విచారణ త్వరితగతిన జరిగే అవకాశం ఉందని అన్నారు. అనంతరం మధ్యవర్తిత్వం ప్రయోజనాల కరపత్రాలను కోర్టుకు హాజరైన కక్షిదారులకు జిల్లా జడ్జి పంపిణీ చేశారు.

అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎస్‌పి శంకుస్థాపన

ప్రజాశక్తి- కంటోన్మెంట్

జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ పోలీసు లైన్స్‌గల శార్వాణి పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో అదనపు తరగతుల నిర్మాణానికి ఎస్‌పి వకుల్ జిందాల్ గురువారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీసు సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో తక్కువ ఫీజులతో పోలీసు పిల్లలకు, ఇతర విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. పాఠశాలలో నేడు నర్సరీ నుండి 10వ తరగతి వరకు 682 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నా రన్నారు. భవిష్యత్తులో మరి కొంతమంది విద్యార్థులు పెరిగే అవకాశం ఉన్నందున, విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అదనంగా మరో నాలుగు తరగతి గదులను శ్రమదానంతో నిర్మించాలని నిర్ణయించామన్నారు. పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలను మరింత అభివద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు, అందుకు తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఎస్‌పి ఆదేశించారు.

కార్యక్రమంలో ఎఎస్‌పి (అడ్మిన్) పి.సౌమ్యలత, అదనపు ఎస్పీ (ఎఆర్) జి. నాగేశ్వరరావు, డిపిఒ ఎఒ పి.శ్రీనివాసరావు, ఎస్‌బి సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఆర్‌ఐలు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.శ్రీనివాసరావు, హెచ్‌ఎం సంధ్య తదితరులు పాల్గొన్నారు.

రహదారులను ఆక్రమించి వాహన మరమ్మతులు చేపట్టొద్దు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

రహదారులను ఆక్రమించి వాహన మరమ్మత్తు పనులను చేపట్టరాదని బైక్ మెకానిక్‌లకు నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య సూచించారు. గురువారం ప్రణాళిక సిబ్బంది, కార్యదర్శులు పలు ప్రాంతాలలో పర్యటించి రహదారులపై మరమ్మతులు చేపడుతున్న వాహనాలను అక్కడి నుంచి తరలించారు. అంబేద్కర్ (బాలాజీ) జంక్షన్, సింహాచలం మేడ, మూడులాంతర్లు నుండి అంబటిసత్రం ప్రాంతాల్లో ఈ తరహా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు తగు చర్యలు తీసుకున్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన అధికారులు

నగరంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. ఇఇ ప్రసాదు, డిఇ శ్రీనివాసరావు, ఇతర ఇంజినీరింగ్ సిబ్బంది పలు ప్రాంతాలలో పర్యటించారు. కోరాడ వీధిలో కల్వర్టు నిర్మాణ పనులను, లంకాపట్నంలో కమ్యూనిటీ టాయిలెట్ పనులను, కేల్ పురంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ నిర్మాణ పనులను, కామాక్షి నగర్ లో కల్వర్టు పనులను, ఆబాద్ వీధిలో సిసి డ్రెయిన్ పనులను పరిశీలించారు.

టిడిపి కార్యాలయ స్థల పరిశీలన

ప్రజాశక్తి-విజయనగరం కోట

టిడిపి జిల్లా పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని గురువారం పార్టీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు తదితరులు పరిశీలించారు. వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు, కనకల మురళీమోహన్ తదితరులు ఉన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

సీజనల్ వ్యాధులను అరికట్టాలి

పింఛను మంజూరులో అవినీతిపై కఠిన చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కంటోన్మెంట్

సీజనల్ వ్యాధులు విజృంభించకుండా తగిన చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, వివిధ అంశాలపై సమీక్షించారు. జిల్లాకు సంబంధించిన పలు వివరాలను సిఎస్‌కు కలెక్టర్ వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తమ క్యాంపు కార్యాలయంలో సంబంధిత అంశాలపై సమీక్షించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను నజొష్టిలో పెట్టుకొని అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి నుంచి నివేదికలను తెప్పించుకొని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని గ్రామాల్లో తాగునీటి పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని 444 హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లకు గాను, 38 సెంటర్ల పరిధిలో మాత్రమే ఇంకా నీటి పరీక్షలు నిర్వహించాల్సి ఉందని, వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మెరకముడిదాం మండలంలోని సాతాంవలసలో పింఛన్లను మంజూరు చేయడానికి డబ్బులు వసూలు చేసినట్టు ఐటతీఆర్ఎస్ ద్వారా తెలిసిందని కలెక్టర్ చెప్పారు. దీనిపై తక్షణమే విచారణ చేసి నివేదికను అందజేయాలని, డబ్బులు వసూలు చేసినవారిని సస్పెండ్ చేయాలని డిఆర్‌డిఎ పీడీని ఆదేశించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పురమిత్ర ఫిర్యాదుల పరిష్కారానికి చొరవ చూపాలి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పురమిత్ర యాప్ ద్వారా వచ్చిన ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా చొరవ చూపాలని సిబ్బందికి నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. గురువారం నగరంలో పురమిత్ర యాప్ ద్వారా వచ్చిన పలు ఫిర్యాదులను పరిష్కరించే దశగా సిబ్బంది తమ సేవలను అందించారు. వినాయక నగర్ లో కాలువను పరిశుభ్రం చేశారు. అలక వీధిలో చెత్తాచెదారాలను తొలగించారు. చిన్నవీధి, తోటపాలెం ప్రాంతాలలో అపరిశుభ్ర వాతావరణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా కమిషనర్ నల్లనయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర, పురమిత్ర యాప్‌ల ద్వారా వచ్చిన సమస్యలు, సౌకర్యాలను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సిబ్బందికి ఆదేశించామన్నారు. మనమిత్ర యాప్ ద్వారా సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు.

షిరిడీసాయి ఆలయంలో వేడుకల్లో పాల్గొన్న జనం

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

ప్రజాశక్తి-విజయనగరంకోట

గురు పౌర్ణమి వేడుకలు గురువారం రింగ్‌రోడ్డులోని సింహాద్రినగర్ షిరిడి సాయిబాబా ఆలయంలో ఘనంగా జరిగాయి. షిరిడి సాయిబాబా సేవా సమాజం అధ్యక్షులు కరణం జనార్ధన్ రావు ఆధ్వర్యాన జరిగిన ఈ వేడుకల్లో వందలాది మంది షిరిడిసాయి బాబాను దర్శించుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలతో పలు పలు కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం పల్లకి ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని వేలాది మంది తిలకించారు. మధ్యాహ్నం సుమారు 3వేల మందికి అన్నదానం చేశారు.

రెడ్ క్రాస్ యోగ శిక్షణ కేంద్రంలో

రెడ్ క్రాస్ యోగ శిక్షణా కేంద్రంలో గురు పౌర్ణమి (వ్యాస మహర్షి జయంతి) వేడుకలు ఘనంగా జరిగాయి. వ్యాసమహర్షి చిత్రపటానికి పూలమాలల వేసి పూజలు నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ విజయనగరం శాఖ ఇన్‌ఛార్జి కెఆర్‌డి. ప్రసాద్ రావు, సెక్రటరీ సత్యం ఆధ్వర్యంలో యోగా గురువు ఆరి సుందర శివరావు పతంజలి మహర్షి, వ్యాసభగవన్‌లకు గురుపూజ చేయించారు. అనంతరం యోగా గురువు సుందరశివరావును సత్కరించారు.

ఎస్ఐ సన్యాసినాయుడుకు అవార్డులు

ప్రజాశక్తి- డెంకాడ

జిల్లా కోర్టులో ఈ నెల 5న జరిగిన లోక్ అదాలత్ కేసుల్లో జిల్లాలో మండలం నుంచి అత్యధిక కేసులు పరిష్కారం చేసి ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు, ఎక్కువ కేసులు రాజీ చేసినందుకు జిల్ జిల్లా ఎస్‌పి వకీల్ జిందాల్ చేతుల మీదుగా అభినందన అవార్డు అందుకున్నారు. నేరాల డిటెక్షన్‌లో భాగంగా మండలంలో అత్యధికంగా సీసీ కెమెరాలు పెట్టించినందుకు గాను మరో అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్నందుకు పలువురు పోలీసులు ప్రజలు ఎస్‌ఐను అభినందించారు.

చీపురుపల్లి: స్థానిక మెయిన్ రోడ్డు కొత్త బ్రిడ్జి దగ్గర మే నెల చివరి వారంలో వారణాసి సురేష్ కుమార్ ఇంటిలో జరిగిన దొంగతనం కేసును త్వరితగతిగా ఛేదించి నిందితులను పట్టుకోవడం వల్ల చీపురుపల్లి పోలీసులను జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ ప్రశంసిస్తూ ప్రశంస పత్రాలు గురువారం అందజేశారు. ఈ కేసులో చురుగ్గా వ్యవహరించిన సిఐ జి. శంకర్రావు, ఎస్ఐ దామోదర్ రావు, సిబ్బంది భానోజీరావు, రాంబాబు, రమణలకు ప్రశంస పత్రాలను అందజేశారు.

బిఎల్‌ఒల పాత్ర కీలకం

ప్రజాశక్తి - గజపతినగరం రూరల్

ఎన్నికల నిర్వహణలో బిఎల్‌ఒల పాత్ర చాలా కీలకమని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ప్రమీల గాంధీ అన్నారు. గురువారం మండల కేంద్రానికి సమీపంలో ఉన్న బాలాజీ పాలిటెక్నిక్ కళాశాలలో మండల బూత్ లెవెల్ అధికారులకు తహశీల్దార్ రత్నకుమార్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమీల గాంధీ మాట్లాడుతూ బిఎల్‌ఒలు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం ఎన్నికల ఉప తహశీల్దార్ వెంకటలక్ష్మి, వాసు తదితరులు పాల్గొన్నారు.

నేడు బానాదిలో ఎమ్మెల్యే పర్యటన

ప్రజాశక్తి - వేపాడ

మండలంలోని బానాది గ్రామంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారని టిడిపి మండల అధ్యక్షుడు గొంప వెంకటరావు గురువారం తెలిపారు. మండల పార్టీ కమిటీ సభ్యులు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సహకార బ్యాంకు అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - రామభద్రపురం

మండల కేంద్రంలో ఉన్న కోపరేటివ్ బ్యాంకు అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని నాబార్డు డిడిఎం నాగార్జున తెలిపారు. గురువారం బ్యాంకు కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకకు ఒక ట్రాన్స్ ఫోర్టు వాహనం మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. ప్రస్తుతం బ్యాంకులో రైతులకు అందిస్తున్న రుణాలు, తదితర వాటిపై ఆరా తీశారు. బ్యాంకుకు సంబంధించి వివిధ సమస్యలు, బ్యాంకు అభివృద్ధి గురించి అధికార ప్రతినిది చొక్కాపు రామారావు, డైరెక్టర్లుతో చర్చించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఎజిఎం శ్రీలత, సిఇఒ వాసుదేవరావు, బ్యాంకు డైరెక్టర్ సువ్వాడ బలరాం, స్థానిక ఎంపిటిసిలు భవిరెడ్డి చంద్ర, వసంతులు తిరుపతిరావు, బొబ్బిలి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మజ్జి రాము తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- రేగిడి

స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎంపిపి ధార అప్పలనరసమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ శ్యామల కుమారి శనివారం తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి మండల ప్రజా ప్రతినిధులు, ఎంపిటిసిలు, సర్పంచులకు ఇప్పటికే ఆహ్వాన పత్రాలు అందించామన్నారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు సభ్యులు అడిగిన ప్రశ్నలకు పూర్తి సమాచారంతో హాజరు కావాలని సూచించారు.

నేడు విద్యుత్తు అంతరాయం

ప్రజాశక్తి - నెల్లిమర్ల

కొండవెలగాడ, సతివాడ సబ్ స్టేషన్ పరిధిలో ఈ నెల శుక్రవారం విద్యుత్ అంతరాయం కలుగుతుందని టౌన్ డిఇఇ పి.త్రినాధరావు ప్రకటనలో తెలిపారు. చెట్టుకొమ్మలు తొలగింపు, సాంకేతిక సమస్యలు పరిష్కారం కోసం కొండవెలగాడ సబ్ స్టేషన్ 33/11కెవి పారసాం 11కెవి రూరల్ ఫీడర్ పరిధిలోని పారసాం, తుమ్మలపేట, చినబూరాడపేట, పెద బూరాడపేట, గెద్దపేట, గుర్ల పరిధిలో భూపాలాపురం, ఆనందపురం, నడుపూరు గ్రామాలకు, సతివాడ పరిది ఒమ్మి రూరల్, అలుగోలు, రామతీర్థం రూరల్ ఫీడర్ పరిధిలో ఒమ్మి, మాల్యాడ, బొప్పడాం, బొడ్డపేట, మధుపాడ, వెంకన్నపాలెం గ్రామాలకు, (అలుగోలు, గుషిణి, చనమల్ల పేట గ్రామాల వ్యవసాయ బోర్లకు) శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని సహకరించాలని ఆయన కోరారు.

ఈ రోడ్డు నరకానికి బోర్డు

- అధ్వానంగా పట్టణ, గ్రామీణ ప్రాంత రహదారులు
- బురదలో ప్రయాణికి ఇక్కట్లు

గత వారంలో ంంకురిసిన వర్షాలకు గ్రామీణ ప్రాంతాల రోడ్లతో పాటు పట్టణ ప్రాంతాల రోడ్లు కూడా శిథిలమయ్యాయి. పలు చోట్ల రోడ్లుకు పడిన గుంతల్లో నీరు, బురద చేరి చెరువులను తలపిస్తున్నాయి. రాజాం, పాలకొండ వంటి ప్రధాన రహదారుల సైతం పూర్తిగా ధ్వంసమవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రేగిడి మండలం మజ్జి రాముడుపేట రోడ్డు, డెంకాడ మండలంలోని గొండయపాలెం రోడ్డు, బొబ్బిలి నుంచి తెర్లాం వెళ్లే రోడ్డుతో సహ సంతకవిటి మండలంలోని వీధులు పరిస్థితి కూడా అధ్వానంగా తయారైంది. దీంతో ఈ బురద రోడ్లపై ప్రయాణించేందుకు వాహన దారులతో పాటు పాదా చారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రజాశక్తి- రేగిడి

మండలంలోని రాజాం, పాలకొండ ప్రధాన రహదారిలో మజ్జిరాముడుపేట గ్రామం వద్ద పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వీటికి వర్షాలు తోడై ప్రధాన రహదారి బురద మయం కావడంతో ప్రయాణం ఎలా అని పాదచారులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజాం -పాలకొండ ప్రధాన రహదారిలో రెండేళ్ల క్రితం సిసి రోడ్డు మంజూరు అయ్యింది. రెండేళ్ళు పూర్తయిన సిసి రోడ్డు వేయకపోవడం గుంతలమైన రోడ్డుతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మొదట తారు రోడ్డు గుంతలుగా ఏర్పడటంతో ఈ రోడ్డుపై గ్రావెల్ వేశారు. దీనికి తోడు వర్షాలు పడడంతో పూర్తిగా బురదమయమైంది. ఫలితంగా వాహనదారులు జారిపడి గాయాల పాలవుతున్నారు. ఆర్‌టిసి బస్సులు, లారీలు, ఆటోలు ఈ రోడ్డులో ప్రయాణం చేయడంతో ఊయాల- కంబాల అనే సామెత గుర్తుకొస్తుంది. పాలకొండ -రాజాం మీదుగా చీపురుపల్లి, విజయనగరం, విశాఖపట్నం ప్రధాన రహదారి కావడంతో గుంతలమయమైన రోడ్డుపై ప్రయాణించడం నరకంగా ఉందని ప్రయాణికులు ఆవేదన

రాజాం, పాలకొండ రహదారిలో మజ్జిరాముడు పేట వద్ద గోతుల్లో చేరిన బురద నీరు

వ్యక్తం చేస్తున్నారు. మజ్జి రాముడిపేట వద్ద ప్రధాన రహదారి బురదమయం కావడంతో కొమిరి, లక్ష్మీపురం, ఆడవరం, ఖండ్యాం గ్రామాలకు వెళ్లే ప్రయాణకులు, పాదాచారులు వాహనాల ద్వారా మజ్జి రాముడు పేట పురవీధుల్లో వెళ్లడం ట్రాఫిక్ పెరిగి చిన్నారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా పాలకొండ విశాఖపట్నం ప్రధాన రహదారిలో ఆర్‌టిసికి అధిక మొత్తంలో రెవెన్యూ వచ్చినప్పటికీ ప్రధాన రహదారి మరమ్మతులకు ఆర్‌అండ్‌బి అధికారులు పట్టించుకోకపోవడం నానా పాట్లు పడుతున్నామని ఆయా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్, అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని వారంతా కోరుతున్నారు.

నాయుడు గారి వీధికి దారేది?

సంతకవిటి: మండలంలోని మోదుగులపేట గ్రామంలోని నాయుడు గారి వీధి రహదారి పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. అసలే మట్టి రోడ్డు దీన్ని కాలనీ వాసులు కొంతమంది ఆక్రమించుకుని, రహదారికి అడ్డంగా మొక్కలు, రాళ్ల వెయ్యడంతో విషసర్పాల బారిన పడతామోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. చినుకు పడితే చాలు ఈ వీధి దారి దారుణంగా తయారవుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీవాసులు తమ నివాసాలకు వెళ్ళటానికి వీలు లేని పరిస్థితి నెలకొంది. రాత్రి వేళల్లో వీధికి వెళ్లాలంటే ప్రజలు సాహసం చేయవలసిందే. కూటమి ప్రభుత్వం సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి కోట్లాది రూపాయల నిధులు విడుదల చేసినప్పటికి, ఈ గ్రామానికి నోచుకోలేదు. గ్రామాల అభివృద్దే కూటమి ధ్యేయమని పాలకులు గొప్పలు చెప్పుకున్నా వాటికి భిన్నంగా ఈ గ్రామంలో అభివృద్ధి కనిపిస్తుంది. తక్షణమే అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రహదారి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


నాయుడు వీధిలో పరిస్థితి

గొండలయపాలెం రోడ్డు ఏదీ?

డెంకాడ: మండలంలోని మోదవలస పంచాయతీ పరిధిలోని గొండయపాలెంకు ఏళ్ల గడుస్తున్నా రోడ్డు సౌకర్యం లేదు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడం లేదు. అసలు ఆ గ్రామం గురించే పాలకులు పట్టించుకోలేదు. దీంతో ఆ రోడ్డు గుండా ప్రయాణించాలంటే నరకయాతన పడవలసి వస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. విజయనగరం విశాఖపట్నం 26వ జాతీయ రహదారి మోదవలస ఉన్న మార్కెట్ యార్డ్ స్థలం పక్క నుంచి గొండయపాలెం గ్రామంలోనికి వెళ్లేందుకు అర కిలోమీటరు మట్టి రహదారి అస్తవ్యస్తంగా ఉంది. రోడ్డంతా గోతులు, బురదమయమై అధ్వాన్నంగా తయారైంది. వర్షం పడితే జాతీయ రహదారి నుంచి గ్రామంలోనికి వెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందరు పాలకులు మారినా గ్రామం గురించి పట్టించుకోలేదని, గ్రామంలోనికి సరైన రోడ్డు సౌకర్యం కల్పించడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు పట్టించుకోని గ్రామానికి రావడానికి రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అధ్వానంగా గొండయపాలెం రోడ్డు

బొబ్బిలి-తెర్లాం రోడ్డులో నరకమే

బొబ్బిలి: బొబ్బిలి- తెర్లాం రోడ్డులో ప్రయాణం చేయాలంటే నరకమే చూడాల్సి వస్తుందని వాహనదారులు వాపోతున్నారు. రోడ్డుపై పెద్దపెద్ద గోతులు ఏర్పడడంతో రాకపోకలకు ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిరిడి జంక్షన్ నుంచి పినపెంకి వరకు రోడ్డు అధ్వాన్నంగా మారింది. ఇటీవల కురిసిన వర్షం నీరు గోతులలో చేరడంతో రోడ్డు చెరువును తలపిస్తుంది. నిత్యం రద్దీగా ఉన్న రోడ్డు పాడైపోయినప్పటికి బాగు చేసేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇటీవల ఈ రోడ్డుకు రూ.4.50కోట్లు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే బేబినాయన తెలపడంతో హర్షం వ్యక్తమవుతోంది.

గోతులమయమైన బొబ్బిలి, తెర్లాం రోడ్డు

నగర పంచాయతీలో కుక్కలను నివారించాలి

ప్రజాశక్తి - నెల్లిమర్ల

నగర పంచాయతీలో వీధి కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని సిఐటియు నాయకులు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన కుక్కలు నివరించాలని కమిషనర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ నగర పంచాయతీలో వీధి కుక్కలు దాడి చేసి ప్రజలను గాయలాపాలు చేస్తున్నాయన్నారు. ముఖ్యంగా నెల్లిమర్ల మొయిద జంక్షన్, థామస్ పేట, జరజాపు పేట ప్రాంతాల్లో వీధికుక్కలు ఎక్కువగా దాడులకు పాల్పడుతున్నాయన్నారు. దీని ఫలితంగా కుక్క కాటు భాదితులు జరజాపు పేట అర్బన్ హెల్త్ సెంటర్, స్థానిక సిహెచ్‌సిలో చికిత్స పొందితున్నారని చెప్పారు. గతంలో కుక్కలకు నగర పంచాయతీ అధికార్లు శాస్త్ర చికిత్సలు జరిపి నియంత్రణ జరిపేవారని ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించలేదన్నారు. పలు మార్లు వీధి కుక్కల సమస్య అధికార్ల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని తెలిపారు. పారిశుధ్య కార్మికులకు ఇంతవరకు వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. మృతి చెందిన పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు ఉద్యోగం ఇస్తామని చెప్పి కుంటి సాకులు చెప్పి అధికార్లు అమలు చేయలేదని, మృతి చెందిన తుపాకుల రమణమ్మ, బొమ్మాలి వెంకట్ కుటుంబాలకు ఉద్యోగం ఇచ్చి వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు జీతాలు రెండు, మూడు రోజుల్లోగా చెల్లిస్తామని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

వీధి కుక్కలు గురించి వివరిస్తున్న రామారావు

ఎంపిపికి పితృ వియోగం

ప్రజాశక్తి - బొబ్బిలిరూరల్

ఎంపిపి శంబంగి లక్ష్మీ తండ్రి కొల్లి శ్రీరాములు నాయుడు (82) బుధవారం రాత్రి మృతి చెందారు. పిరిడి గ్రామానికి చెందిన ఇతను కోఅపరేటివ్ అధ్యక్షులుగా చాలా ఏళ్లు పని చేశారు. సీనియర్ వైసిపి నాయకులుగా పిరిడీలో పని చేసే అనుభవవం ఉంది. ఇతనికి ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు, కాగా పెద్ద అమ్మాయి బొబ్బిలి మాజి ఎమ్మెల్యే సిహెచ్‌వి అప్పలనాయుడు తమ్ముడు బొబ్బిలి మండల వైసిపి నాయకులు వేణుగోపాల్ నాయుడు భార్య. ఆమె ప్రస్తుతం బొబ్బిలి ఎంపిపిగా పనిచేస్తున్నారు. అతని మృతి చెందారని తెలిసి మాజీ ఎమ్మెల్యే సంబంగి వెంకట చినప్పలనాయుడు ఆయన పార్ధవ దేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి చినప్పలనాయుడు

ప్రమాదంలో మృతి చెందిన ఉదయ్

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - కంటోన్మెంట్, డెంకాడ

ద్విచక్ర వాహనంపై వెళ్తూ ఆదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన భోగాపురం మండలంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట, మాకివలస గ్రామానికి చెందిన తుర్ల చిన్నారావు, రావాడ ఉదయ్ (28) బుధవారం సింహచలం గిరి ప్రదక్షణకు వెళ్లి దర్శనం అనంతరం స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా భోగాపురం బ్రిడ్జి మీదకు వచ్చే సరికి వాహనం అదుపు తప్పడంతో డివైడరును ఢీకొన్నారు. దీంతో బైకు నడుపుతున్న ఉదయ్ అక్కడిక్కడే మృతి చెందగా, చిన్నారావుకు తీవ్ర గాయాలు కావడంతో తగరపువలసలో ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మృతదేహన్ని సుందరపేట సామాజికి ఆసుపత్రికి తరలించి పంచానామ నిర్వహించినట్లు భోగాపురం సిఐ దుర్గాప్రసాద్ తెలిపారు. క్షతగాత్రుడు చిన్నారావు తమ్ముడు రామచంద్రరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ఘనంగా పేరెంట్స్, టీచర్స్ మీట్

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- తల్లిదండ్రులకు పలు పోటీలు
- విద్యతోనే అభివృద్ధి : ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-బొబ్బిలి

స్థానిక గురుకుల పాఠశాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. గురుకుల పాఠశాలలో గురువారం జరిగిన మెగా పేరెంట్స్ సమావేశానికి హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నిర్మాణం చేసిన కళా వేదికను ప్రారంభించారు. గురుకుల పాఠశాలను దత్తత తీసుకున్న బేబినాయనకు విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘునాథ్, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాడంగి : స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. బుడా చైర్మన్ తెంటు రాజా ప్రతి విద్యార్థికీ ఒక మొక్క చొప్పున బహుకరించారు. అనంతరం వీకే ఫ్యామిలీ ఫౌండేషన్, క్రేజీబి సర్వీసెస్ సమాకూర్చిన ఎనిమిది సైకిళ్లను విద్యార్థినులకు అందించారు. ఇటీవల పదో తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు ఆర్‌ఆర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ చైర్మన్ పెంట రమేష్ వారి తల్లిదండ్రుల సమక్షంలో లక్ష రూపాయల చెక్కును ప్రోత్సాహక బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి భాస్కరరావు, ఎంపిటిసి శ్రీనివాసరావు, తెంటు రవి, ఎల్ సత్యం, మాజీ ఎంపిపి త్రినాథ, తహశీల్దార్ సుధాకర్, పాల్గొన్నారు.

పూసపాటిరేగ: స్థానిక జూనియర్ కాలేజీలో సమావేశానికి ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు హాజరయై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల మధ్య బలమైన బంధం కోసం ఈ సమావేశం ఎంతో కీలకమని ఆయన అన్నారు. పిన్నింటి సన్యాసినాయుడు, పిన్నింటి నాగరాజు, పిన్నింటి కిషోర్ పాల్గొన్నారు.

వేపాడ: మండలంలోని పలు పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డేను ఘనంగా నిర్వహించి సామాజిక కార్యకర్త రిక్కి అప్పారావుకు వసతి గృహం సిబ్బంది, అధికారులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జైశ్రీ, ఎంపిడిఒ సిహెచ్ సూర్యనారాయణ, తహశీల్దార్ జె.రాములమ్మ, ఎంఇఒ బి. బాలభాస్కరరావు, జెడ్‌పిటిసి సేనాపతి అప్పలనాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గజపతినగరం రూరల్: మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో స్కూల్ విద్యార్థులకు 40 రకాలు వైద్య పరీక్షలు నిర్వహించి, పిల్లల ఆరోగ్య విషయాలను తెలియజేస్తూ హెల్త్ కార్డులను అందజేశారు. పాఠశాలలల ఆవరణల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డిప్యూటీ డిఇఒ పాల్గొన్నారు.

నెల్లిమర్ల: సతివాడ మోడల్ స్కూల్‌లో ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, ఎమ్మెల్యే లోకం నాగమాధవి వేరువేరుగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ నార్త్ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు, రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లం శ్రీను, నాయకులు కోరాడ శ్రీను, రెల్లి వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

డెంకాడ: మండలంలోని అక్కివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో టిడిపి సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంది కిరణ్, ఉప సర్పంచ్ కంది సత్యనారాయణ, టిడిపి నాయకులు కంది సురేష్, ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల కమిటీ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పూసపాటిరేగ: సమావేశంలో మాట్లాడుతున్న కర్రోతు బంగార్రాజు

మెంటాడ: మండలంలోని పెదమేడపల్లి ఎపి మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డిపిఇపి స్కూల్, ఎంపిపి ఆదర్శ పాఠశాల తదితర పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం జగన్ మోహన్ రావు, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.శ్రీను, ఎంపిటిసి రెడ్డి ఎర్నాయుడు, పూర్వపు విద్యార్థి డాక్టర్ బి. మహేంద్రగిరి తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలిరూరల్ : ప్రతి విద్యార్థీ విలువలతో కూడిన విద్య నేర్వాలని డిఎస్‌పి భవ్యరెడ్డి పిరిడి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధుసూదనరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రేగిడి: మండలంలోని ఉంగరాడ మెట్ట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు, ఎస్‌ఎంసి ఆధ్వర్యంలో విద్యార్థులతో ఆటపాటలు, తల్లిదండ్రులతో మాటామంతి కార్యక్రమాలు నిర్వహించారు. విజయనగరం, మన్యం జిల్లాల సమన్వయ అధికారి ఎస్.రూపావతి పాల్గొని వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సూర్యనారాయణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రామభద్రపురం: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఒ రత్నం పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆహ్వానం పలకడం, ఫోటో బూత్ ఏర్పాటు చేయడం విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగపండు గోపాలనాయుడు, పాఠశాల చైర్మన్ గొర్లె అప్పారావు, అధికారులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆరికతోట, బూసాయవలస, పాతరేగ, రొంపల్లి, కొట్టక్కి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సంతకవిటి: మండలంలోని 74 ప్రభుత్వ పాఠశాలలు, ఒక కెజిబివి, ప్రభుత్వ జూనియర్ కాళాశాలలో గురువారం తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు భవిష్యత్తు నిర్ణయానికి ఇదే మంచి సమయమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. భవాని వెల్లడించారు. అనంతరం తల్లిదండ్రులకు తమ పిల్లలు పాదాభివందనం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

చీపురుపల్లి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పాఠశాలల నాణ్యమైన విద్య విధానం అమలు జరుగుతుందని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అన్నారు. గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి ఆయన పాల్గొని పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు ఏర్పాటు చేసిన భోజనాలను వడ్డించి వారితో భోజనం చేసి సరదాగా కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ త్రిమూర్తుల రాజు, మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, మాజీ ఆర్ ఇసిఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వైసిపి ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు మాట్లాడారు. వైసిపి నాయకులు కోరుకొండ దాలయ్య, కర్రోతు ప్రసాద్, మురళి, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే అదితి, చీపురుపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కళా

గంట్యాడ: రాష్ట్ర ప్రభుత్వం అందించిన విద్యా పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని ఐసిడిఎస్ పిఒ ఉమా భారతి అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో గురువారం జరిగిన మెగా పిటిఎం కార్యక్రమంలో ఆమె పాల్గొని మొక్కలను నాటారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పివి రమణమ్మ, అధికారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లక్కవరపుకోట : విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి యు. మాణిక్యం నాయుడు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కెజిబివిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ కే శ్రీనివాసరావు, ఇఒపిఆర్‌డి కుమార్, ఎంఇఒలు సిహెచ్ కుర్మారావు, శ్రీనివాసరావు, హెచ్‌ఎం గోపాల్, గ్రామపంచాయతీ ఇఒ డి.స్వరూపిణి, కెజిబివి ఎస్‌ఒ ప్రవీణ పాల్గొన్నారు.

విజయనగరం కోట: విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు టీచర్స్ పేరెంట్స్ మీట్ దోహద పడుతుందని ఎమ్మెల్యే పి.అదితి విజయలక్ష్మి అన్నారు. నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యనందించేందుకు కృషి జరుగుతోందన్నారు. తల్లిదండ్రులు పిల్లలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు వారి విద్య గురించి తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు పలు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థుల, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగమాధవి

బొబ్బిలి: కళా వేదికను ప్రారంభించిన ఎమ్మెల్యే బేబినాయన

ప్రకటన

నా క్లయింటు TATA CAPITAL LIMITED, విశాఖపట్టణం, రిప్రజెంటెండ్ బై మేనేజర్ వారి సంజాయిషి పొంది ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా

ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని పోతల (లేటు) క్రిష్ణారావుగారి కుమారుడు పోతల శ్రీనివాసరావుగారు ది 27-05-2025న భోగాపురం జాయింటు సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 3696/2025రుగా రిజిష్టర్ కాబడిన సెటిల్మెంటు దస్తావేజు రీత్యా దాఖలు పొందిన షెడ్యూలు ఆస్థిని సర్వ, సంపూర్ణ స్వాధీన హక్కు భక్తములతో నిర్వివాదముగా అనుభవించుచున్నారు.

ఇట్టి స్థితిలో ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని పోతల (లేటు) క్రిష్ణారావుగారి కుమారుడు పోతల శ్రీనివాసరావుగారు హామీగా ఉంచి ఋష్ట సౌకర్యం పొందుట కొరకు TATA CAPITAL LIMITED, విశాఖపట్టణం వారికి అభ్యర్థన చేసియున్నారు.

కావున ఎవరికైననూ ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై గాని, ఎవరికైననూ, చట్టరీత్యా చెల్లదగు క్లయిములు గాని, మరియు ఏ విధమయిన అభ్యంతరములు గాని ఉన్నయెడల, వారు ఈ ప్రకటన తేది నుండి 07 రోజులలోపుగా లిఖిత పూర్వక ఆధారములతో తెలియపరచగలరు. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములు గాని రాని యెడల, షెడ్యూలు ఆస్థిని నిర్వివాద ఆస్థిగా ఎంచి, నా క్లయింటు షెడ్యూలు ఆస్థిని హామీగా స్వీకరించి, ఋణ సదుపాయము కలుగజేయుదురు. ఆదర్శిలా వచ్చు ఎట్టి అభ్యంతరములు, క్లయిములుగానీ, చట్టపరంగా బైండు చేయ జాలవనియు, నా క్లయింటు షెడ్యూలు ఆస్థిపై పొందు హామీ మరియు తనఖా హక్కులను భంగము చేయజాలవనియూ ఇందుమూలముగా తెలియజేయుటమైనది.

షెడ్యూలు : విజయనగరం జిల్లా, శ్రీభోగాపురం సబురి॥ తాలూకా పూసపాటిరేగ మండలం, కనిమెట్ట గ్రామపంచాయితీకి చెందినట్టి, కనిమెట్ట గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వేనెం. 69-2 రులో విస్తీర్ణము 162.06 చ॥గ॥లు గల స్థలంలో నిర్మించిన 1336 చ॥అ॥లు విస్తీర్ణం గల ఆర్.సి.సి. స్లాబ్ ఇల్లు, అసిస్మెంటు నెం. 331రు గల ఖాళీస్థలంతో కూడిన ఆర్.సి.సి. శ్లాబ్ ఇల్లు కలదు. సదరు ఖాళీస్థలముతో కూడిన శ్లాబ్ ఇల్లుకి హద్దులు:

తూర్పు : పోతల అప్పారావుగారి శ్లాబ్ ఇల్లు
దక్షిణం : సి.సి.రోడ్డు
పడమర : జలసారి అప్పలనర్శయ్యగారి ఖాళీస్థలం
ఉత్తరం : రామమందిరం

V(G) VIJAYA, Advocates
Flat No. 104, Ground Floor,
Shree Ganesh Enclave, Dondaparthi
Near Yerukamamba Temple, VSP-530016
Cell : 9848282374, 8106523333, 9848286374



అమరవీరులకు నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వరి

విప్లవ వీరులకు ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి - కురుపాం

శ్రీకాకుళ గిరిజన రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన విప్లవ వీరులు కామ్రేడ్లు వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం మాష్టారుల 55వ వర్ధంతి సందర్భంగా మండలంలోని గుమ్మలో గల వారి స్థూపాలు వద్ద కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూస్వాములకు ఎదిరించి భూమికోసం, భుక్తి కోసం, గిరిజన రైతాంగం కోసం పోరాడి ప్రాణాల సైతం విడిచి పెట్టిన మహనీయులని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంపటాపు భారతమ్మ, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న ఎంపిడిఒ స్వరూపరాణి

పంచాయతీల కార్యాచరణ పై సమావేశం

ప్రజాశక్తి - మక్కువ

2025-26 కు సంబంధించిన పంచాయతీ కార్యాచరణ కార్యదర్శులకు డిజిటల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ ఎఎన్ఎంలకు ఒక్కరోజు శిక్షణ, అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు ఎంపిడిఒ డిడి స్వరూపరాణి తెలిపారు. గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపేందుకు తొమ్మిది మౌలిక సూత్రాలను పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆమె సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్డి, పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సామూహిక విత్తన శుద్ధి తో అధిక దిగుబడులు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

రైతులు తమ క్షేత్రాల్లో విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకోవడం వల్ల పెట్టుబడులు తగ్గి దిగుబడులు పెరగడానికి వీలుంటుందని ప్రకృతి వ్యవసాయ అసోసియేట్ జి.అన్నపూర్ణ అన్నారు. జియమ్మవలస మండలంలోని టికె జమ్ములో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో సామూహిక వరి విత్తనాలను, విత్తన శుద్ధి చేయించారు. విత్తనశుద్ధి చేయడం ద్వారా భూమి, గాలి, నీరు, విత్తనం ద్వారా వ్యాపించే హానికరం చేసే సూక్ష్మజీవులు నుంచి రక్షణ పొంది శత శాతం మొలకలు వస్తాయని అన్నారు. పైరు కూడా ఏపుగా పెరిగి, పురుగులు -తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంటుందని, గ్రామంలోని రైతులంతా ఈ విధంగా చేయడం ప్రకృతి వ్యవసాయ పురోగాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం రైతులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి అల్లు సూర్యనారాయణ, సిబ్బంది ఎం.మోహన్‌దాస్, ఎం.మోహన్, రైతులు అడ్డాకుల శంకర్రావు, లక్ష్మణరావు దీనమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి చెత్త సేకరణ పరిశీలన

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని ఇప్పలవలస గ్రామపంచాయతీలో ఇంటింటి చెత్త సేకరణను ఎంపిడిఒ ఎంఎస్ఎల్ఎన్ ప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్ ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లే బుట్టల ద్వారా సప్త సేకరణ చేసి తడి చెత్త పొడి చెత్తను వేరు చేయాలన్నారు. అలాగే చెత్త ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చేసి దాన్ని ఆర్థిక వనరుగా మార్చుకోవాలన్నారు. మంచినీటి ట్యాంకులను పరిశీలించి అక్కడ వాటర్ ట్యాంక్‌లో బ్లీచింగ్ కలిపి సీజనల్ వ్యాధులు రాకుండా జల్లి జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్డి కెకె కుమార్ వర్మ, సర్పంచ్ సిహెచ్ లక్ష్మణరావు, గ్రామపెద్దలు, క్లాప్‌మిత్రులు పాల్గొన్నారు.

ఎసిఎం మందు పిచికారీ పరిశీలన

ప్రజాశక్తి -సీతంపేట

స్ప్రేయింగ్‌ను పరిశీలిస్తున్న అధికారి

స్థానిక ఐటిడిఎ పరిధిలో గల కోసంగి, బి.బుర్జిగూడ, కిల్లడ గ్రామాల్లో మొదట, రెండు విడతలు చేపట్టిన ఎసిఎం మందు పిచికారీని రాష్ట్ర పరిశీలకులు ఎస్.రామచంద్రుడు గురువారం తనిఖీ చేశారు. ఈ గ్రామాల్లో ప్రతి ఇంటిని క్షుణంగా పరిశీలించారు. ఇందులో భాగంగా ప్రజలకు సలహాలు, సూచనలు చేశారు. ఆయా గ్రామాల్లో నమోదైన మలేరియా పాజిటివ్ కేసులు తాలూక రాడికల్ ట్రీట్మెంట్ బీఫాలో యాప్స్‌ను పరిశీలించారు. పిహెచ్‌సి సిబ్బంది కూడా ఫ్రైడే, డ్రై డే, బి వెక్టార్ కంట్రోల్ ప్రోగ్రాం ఆవశ్యకత గురించి వివరించారు. ఆ గ్రామాల్లో పారిశుధ్యం, నీటి నిల్వలు గల ప్రదేశాలను పరిశీలించి సూచనలు చేశారు. ఐఆర్ఎస్ గురించి క్షేత్రస్థాయి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. వీరితో పాటు శ్రీకాకుళం సహాయ మలేరియా అధికారి ఎస్.శ్రీనివాసరావు, విబిడి కాన్సల్టెంట్ శ్రీకాంత్, సబ్ యూనిట్ ఆఫీసర్ జెమోహన్‌రావు, ఎంటిఎస్ ఝాన్సీరాణి, డిఎంఒ ఆఫీస్ సిబ్బంది సుమన్, రవితో పాటు ఆయా గ్రామాల్లోని ఎఎన్ఎంలు, ఆశాలు, ఎంఎల్‌హెచ్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

చిట్టిపూడివలసలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలోని చిట్టిపూడివలసలో గురువారం స్థానిక వైద్యాధికారి బి.ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వర పీడితులు, గర్భిణులు, మధుమేహ, రక్తపోటు, తదితర రకాలైన రోగులకు ప్రత్యేక వైద్య తనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఆనంద్, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

3వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి - వీరఘట్టం

గురు పౌర్ణమి సందర్భంగా స్థానిక సాయిబాబా ఆలయంలో గురువారం 3వేల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సర్వ జోషులు వెంకట లక్ష్మీ నరసింహ శర్మ యాజి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో షిర్డీ సాయి సేవా సంఘం సభ్యులతో పాటు, భక్తులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకులు క్లీనింగ్

ప్రజాశక్తి- డెంకాడ

మండలంలో అన్ని మంచినీటి ట్యాంకర్లనూ గురువారం క్లీన్ చేయించామని డిప్యూటీ ఎంపిడిఒ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 26 పంచాయతీల పరిధిలోని ఉన్న గ్రామాల్లో 68 మంచినీటి వాటర్ ట్యాంకులు ఉన్నాయన్నారు. వీటిలో ఒక్కరోజే 61 తాగునీటి ట్యాంకులను బ్లీచింగ్ వేసి క్లోరినేషన్ చేయించామన్నరు. మిగిలిన నాలుగు గ్రామపంచాయతీలో పెండింగ్‌లో ఉన్న ఏడు తాగునీటి ట్యాంకులను శుక్రవారం క్లీనింగ్ చేయిస్తామని చెప్పారు. మండలంలోని గుణుపూర్, బొడ్డవలస, డెంకాడ, జొన్నాడ, వెదుళ్ళవలసలలోని కాలువల్లో పూడికలు తీయించామన్నారు. అన్ని పంచాయతీల్లోనూ ఈనెల 20వ తేదీ నాటికి క్లీన్ చేయడం కోసం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. పరిసర ప్రాంతాలను పరిశీలించి పంచాయతీ సెక్రెటరీ ఇంజనీరింగ్ అసిస్టెంట్లుకు తగు సూచనలు చేశామన్నారు.

మన విద్యార్థులు మాణిక్యాలు : కలెక్టర్

ఘనంగా మెగా పేరెంట్స్, టీచర్ మీటింగ్

టగ్ ఆఫ్ వార్‌లో పాల్గొన్న కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న మన విద్యార్థులంతా మాణిక్యాలని కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ప్రశంసించారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (పిటిఎం 2.0) పండగ వాతావరణంలో గురువారం జిల్లా వ్యాప్తంగా జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలో కొత్తవలసలోని కొత్త పోలమ్మ పురపాలక ఉన్నత పాఠశాలలో జరిగిన పిటిఎం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పించామన్నారు. ఆంగ్లంలో బోధన, డిజిటల్ తరగతి గదులు, పాఠశాలలో చేరిన వెంటనే విద్యార్థులందరికీ ఉచితంగా స్కూల్ బ్యాగ్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్, షూస్ వంటివి ఇస్తున్నట్టు తెలిపారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారాన్ని పిల్లలకు అందించడం, విద్యతో పాటు పిల్లల ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. పిల్లల్లో విద్యను ప్రోత్సహించేందుకు తల్లికి వందనం కింద రూ.15 వేలు ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంగతిని కలెక్టర్ గుర్తుచేశారు కావున విద్యార్థులంతా శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో తల్లులకు పుష్పాలిచ్చి తల్లికి వందనం చేయించారు. తల్లుల పేరిట మొక్కలను విద్యార్థులతో నాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో సెషన్, సాంస్క తిక కార్యక్రమాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, డ్రగ్స్, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాలను కలెక్టర్ తిలకించారు. అంతకుముందు స్థానిక డివివిఎం పురపాలక ఉన్నత పాఠశాల ను సందర్శించి విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి టగ్ ఆఫ్ వార్ పోటీల్లో పాల్గొని, ఎన్‌సిసి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. ఈ పర్యటనలో మై స్కూల్ మై ప్రైడ్ ప్రత్యేక అధికారులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సదస్సులో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించి పాఠశాలలో అందిస్తున్న విద్యా ప్రమాణాలు, నాణ్యమైన ఆహారం, ఇతర మౌలిక వసతులు, తల్లికి వందనం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల హోలీస్టిక్ కార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివి ప్రసాద్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీతానగరం : మండలంలోని జోగింపేట ప్రతిభ స్కూల్ ఆఫ్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ డేలో సబ్‌కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతి పత్రాలను పరిశీలించి సామర్థ్యాలను తల్లిదండ్రులతో చర్చించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ పి.ధర్మారావు, తహశీల్దార్ జె.ప్రసన్నకుమార్, ఎంపిడిఒ ఎంఎల్ ఎన్ ప్రసాద్, ఇఒపిఆర్డి కెకె కుమార్ వర్మ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీతంపేట : మండలంలోని సామరెల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి ఐటిడిఎ పిఒ యశ్వంత్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఆరిక భాస్కరరావు,ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే స్థానిక కెజిబివి కళాశాల ప్రిన్సిపల్ మాధవి, గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం చంద్రరావు, బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సూర్యకుమారి, బాలుర గురుకుల కళాశాలలో కృష్ణమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్‌డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు పలు సూచనలు చేసి, వారికి ఆటల పోటీలు నిర్వహించారు.

కొమరాడ : మండలంలోని అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. కొమరాడ, కోటిపాం, విక్రాంపురం జిల్లా పరిషత్ హై స్కూల్లో పాటు ప్రతి ప్రభుత్వ ప్రైవేటు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశానికి మండల స్థాయి అధికారులు ప్రజాప్రతితులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్ సత్యనారాయణ, ఎంపిడిఒ ఎస్.రమేష్, ఎంఇఒ జామి నారాయణస్వామి పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూర్పు కార్పొరేషన్ డైరెక్టర్ సేనపతి శేఖర్ పాత్రుడు హాజరయ్యారు. ఈ కార్యమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ, భద్రగిరి గిరిజన గురుకుల బాలుర పాఠశాలల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీట్‌లో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కనకదుర్గ అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ టి.త్రివిక్రమ్ రావు, ఎంఇఒ -2 బిడ్డిక బీముడు, కస్తూరిబా ప్రత్యేకాధికారి సిహెచ్ శ్రీ రంజని,మండల టిడిపికన్వీనర్ అడ్డాకుల నరేష్, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు. గుమ్మలక్ష్మీపురం చింతలగూడ ఎయిడెడ్ పాఠశాలలో మెగా పేరెంట్స్ డేలో పాఠశాల చైర్మన్ బేతా కృష్ణమూర్తినాయుడు, కుమారస్వామి, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు. మండలంలోని 177 యాజమాన్య పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో వివిధ రకాల రంగవల్లులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఆటల పోటీలు నిర్వహించారు. జియమ్మ వలస మండలంలోని పెద్ద బుడ్డిడి, చిన మేరంగి, జియమ్మ వలస, బిజెపురం, శిఖబడి, టికె జమ్ము తదితర పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే కార్యక్రమం నిర్వహించారు.

కురుపాం : స్థానిక ఆదర్శ పాఠశాల వద్ద ప్రిన్సిపల్ వి.రామలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన మెగా పేరెంట్స్ డే వేడుకలకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేశ్ చంద్ర దేవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి అందిపుచ్చుకోవాలని కోరారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల మెగా పేరెంట్స్ డే వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కెవి కొండయ్య, ఎఎంసి మాజీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, ఎంపిడిఒ జె.ఉమామహేశ్వరి, ఎంఇఒ ఎన్.సత్యనారాయణ, కూటమి నాయకులు ఎన్. వంశీ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న సీతంపేట ఐటిడిఎ పిఒ

కురుపాంలో విద్యార్థినికి ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్నవీరేష్‌చంద్రదేవ్

సీతానగరంలో విద్యార్థుల తల్లులకు కుర్చీల ఆట పోటీలు

వీరఘట్టం : మండలంలోని ప్రైవేట్ ,ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు ఏ విధంగా ఉన్నాయో తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం పిల్లలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి భోజనం చేసి ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భామిని : స్థానిక ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ బాబురావు, చైర్మన్ వానపల్లి రవి ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శివన్నారాయణ, ఎంపిపి ప్రతినిధి తోట సింహాచలం, ఎస్ఐ జి.అప్పారావు, మండల టిడిపి అధ్యక్షులు రవినాయుడు, వైస్ ప్రిన్సిపల్ వసుధారాణి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాలకొండ: మండలంలోని పలు పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీటింగ్‌లు జరిగాయి. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో తహశీల్దార్ రాధాకృష్ణమూర్తి, బాసూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంపీపీ బొమ్మాలి భాను హాజరై మాట్లాడారు.

పార్వతీపురం: మండలంలోని నర్సిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ డే జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి కర్రి ప్రసాదరావు పాల్గొన్నారు. విద్యార్థులు వారి మాతృమూర్తికి పూలతో పాదాభివందనం చేసి వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు మరిశర్ల వెంకటినాయుడు, టిడిపి నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, గౌరీశ్వరి, ఆగూరు మణి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ డి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల సారథులు వీరే

ప్రజాశక్తి - సాలూరురూరల్

డొంక వెంకటరమణ
మామిడిపల్లి

బొత్స జయప్రకాష్
పెదపదం

కె.సూర్యనారాయణ
శివరాంపురం

మండలంలోని మామిడిపల్లి, బాగువలస, శివరాంపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు నూతన చైర్పర్సన్లను ప్రభుత్వం నియమించింది. మామిడిపల్లి పిఎసిఎస్‌కు చైర్‌పర్సన్‌గా డొంక వెంకటరమణ, డైరెక్టర్లుగా రొంపల్లి వెంకటేష్, బూర నాగార్జున, శివరాంపురం చైర్‌పర్సన్‌గా కనకల సూర్యనారాయణ, డైరెక్టర్లుగా చొక్కాపు త్రినాథ్ రావు, గోర్జి అప్పలనాయుడు, పెదపదం పిఎసిఎస్ ఛైర్‌పర్సన్‌గా బొత్స జయప్రకాష్, డైరెక్టర్లుగా మండల పోలినాయుడు, యండ్రాపు అప్పలస్వామిని ప్రభుత్వం నియమించింది. కొత్తగా ఎన్నికైన చైర్మన్లు డొంక వెంకటరమణ, కనకల సూర్యనారాయణ, బొత్స జయప్రకాష్ ' ప్రజాశక్తి'తో మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుంచి 40 ఏళ్లుగా పనిచేస్తున్నామని, ఒక కార్యకర్తలుగా పని చేసి మమ్మల్ని ఈ బ్యాంకులకు చైర్మన్లుగా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి గుమ్మడి సంధ్యారాణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. గ్రామాల్లోని సన్న, చిన్న కారు రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన రుణాలు సరైన సమయంలో అందజేయడానికి, విత్తనాలు, ఎరువులు అందించేందుకు కృషి చేస్తామన్నారు. రైతులు పండించిన ధాన్యం, మొక్కజొన్నను సొసైటీల ద్వారా కొనుగోలు చేయడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. వీరి ఎంపిక పట్ల మండల టిడిపి అధ్యక్షులు ఆముదాల పరమేష్, సీనియర్ నాయకులు బూస తౌడు, మత్స శ్యామ్‌సుందర్, తాడుతూరి తిరుపతిరావు, సత్యం, అప్పికొండ యుగంధర్, కసినిపోయిన వెంకటరమణ, దొర లక్ష్మణ, కోట లక్ష్మణ హర్షం వ్యక్తం చేశారు.

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర, కుటుంబ సభ్యులు

ఘనంగా ఎమ్మెల్యే విజయచంద్ర పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర 40వ పుట్టినరోజు వేడుకలు గురువారం పట్టణంలోని సౌందర్య థియేటర్‌రోడ్‌లో గల ఒక ప్రైవేట్ కల్యాణ మండపంలో పార్వతీపురం మున్సిపాలిటీ, మండల, సీతానగరం, బలిజిపేట మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలు పురస్కరించుకుని కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు, ఎన్ఆర్ఐ వైద్యులు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు కార్యకర్తలు, 40 కేజీల కేకును ఎమ్మెల్యేతో కట్ చేయించారు. అనంతరం చర్చి ఫాదర్లు ప్రార్థనలు చేసి ఆశీర్వదిస్తూ దీవెనలు అందజేశారు. పలు ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలను అందజేస్తూ, అభినందనలు తెలిపారు. 28వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మజ్జి శశిధర్ ఎమ్మెల్యేపై ఒక ప్రత్యేకమైన పాటను రికార్డ్ చేస్తూ ఎమ్మెల్యే చేత సిడి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణ, మజ్జి రాజాకృష్ణమోహన్, వెంకటేష్ సోదరులు, సారిక గణేష్, పట్టణ టిడిపి అధ్యక్షులు గుంట్రెడ్డి రవి, కార్యదర్శి పాలకొండ రాజశేఖర్, సీతానగరం మండల టిడిపి నాయకులు వేణుగోపాల్, బలిజిపేట మండలం నాయకులు నిర్వహించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - సాలూరురూరల్

తీవ్రంగా గాయపడ్డ వెంకటరమణ

మండలంలోని అన్నమరాజు పంచాయతీ పెదచీపురువలస వద్ద గురువారం రాత్రి 8 గంటల సమయంలో మామిడిపల్లి నుంచి చీపురువలస వస్తుండగా సుర్ల వెంకటరమణ, ఇంకొకరు ద్విచక్ర ద్విచక్ర వాహనంపై వస్తుండగా శంబర నుండి వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో వీరిద్దరు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న చీపురువలస గ్రామస్తులు 108కు సమాచారం ఇవ్వగా, వారు హుటాహుటిన వచ్చి క్షతగాత్రులను స్థానిక ఏరియా ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. గాయపడిన వెంకటరమణ తీవ్రంగా గాయపడడంతో పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు చెబుతున్నారు.

గురుకులంలో శతశాతం సీట్లు పూర్తి

సాంఘిక సంక్షేమ గురుకులం డిసిఒ రూపవతి

ప్రజాశక్తి- రేగిడి

విజయనగరం, మన్యం జిల్లాలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ఐదు నుంచి ఇంటర్ వరకు విద్యార్థుల తరగతి సీట్లు శత శాతం పూర్తి చేసామని డిసిఒ ఎస్. రూపవతి వెల్లడించారు. గురువారం ఉంగరాడ మెట్ట బిఆర్ అంబేద్కర్ గురుకులాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయనగరం, మన్యం జిల్లాలలో 13 గురుకుల పాఠశాలలు ఉన్నాయన్నారు. వీటిలో 5 బాలురు గురుకుల పాఠశాలలు, 8 బాలికల గురుకుల పాఠశాలలు ఉన్నాయన్నారు. ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులకు అనుభవం గల ఉపాధ్యాయులతో పాటు మౌలిక సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. 2025- 26 విద్యా సంవత్సరానికి గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు శత శాతం హాజరు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. 100శాతం అడ్మిషన్ పూర్తి చేశామని చెప్పారు. ఈ ఏడాది గురుకుల పాఠశాలలో ఖాళీలు లేకుండా రెగ్యులర్ ఉపాధ్యాయులను, అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. గత ఏడాది పది, ఇంటర్ విద్యార్థుల 98 శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించామని, ఈ ఏడాది 100శాతం ఫలితాలు సాధిస్తామని వెల్లడించారు. ఎస్‌సి విద్యార్థులకు శ్రేష్ట ఫలితాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులు10 రెసిడెన్సి సీట్లు సాధించారన్నారు. 137 జూనియర్ ఇంటర్ విద్యార్థులు సీట్లు సాధించారన్నారు. అందులో భాగంగా ఉంగరాడ మెట్ట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదివిన 9వ తరగతి విద్యార్థి వెంకటేష్ ఆలిండియా 20వ ర్యాంకు రావడంతో అమేయ ఇంటర్నేషనల్ స్కూల్లో ఉచిత సీటు సాధించినట్లు గుర్తు చేశారు. ట్రిపుల్ ఐటీలో నూజివీడు, శ్రీకాకుళం తదితర వాటిలో ఐదుగురు విద్యార్థులు సీట్లు సాధించారని చెప్పారు. ఈ విద్యార్థులకు సొసైటీ నుంచి సత్కారాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ సూర్యనారాయణ, కళాశాల లెక్చలర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిసిఒ రూపవతి

డిగ్రీ కళాశాలలో నులి పురుగుల దినోత్సవం

ప్రజాశక్తి - సీతంపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నులిపురుగుల దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శశాంత్ జన మాట్లాడుతూ నూలు పురుగుల మందులు విద్యార్థులు వాడాలని సూచించారు. దీనివల్ల నష్టాల గురించి వివరించారు. ఒక డోస్ ఆల్బండ్‌జోన్ మాత్రలు వేయించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రభాకరరావు, బోధకులు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

వైద్యతనిఖీ చేస్తున్న సిబ్బంది

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- కంటోన్మెంట్

నగరంలోని వైయస్సార్ నగర్‌లో సత్తెమ్మ తల్లి హెల్ప్ లైన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ కమిటీ ఏర్పాటు చేసి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. వైద్యుల పర్యవేక్షణలో బిపి, సుగర్, ఇసిజి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సత్తెమ్మ తల్లి హెల్ప్‌లైన్ అధ్యక్షులు: ఎం.ఉమామహేశ్వరరావు, మల్లికార్జునరావు, కార్యదర్శి నరసింహమూర్తి, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వెంకటరమణ, ఉప కార్యదర్శులు ప్రకాశ్, కార్యనిర్వాహణ కార్యదర్శి శారద, భాస్కరరావు, కృష్ణమూర్తి, మహేష్, సత్యనారాయణ,శ్రీనివాసరావు,రమణ, జ్యోతి,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

12న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి రాక

ప్రజాశక్తి - పార్వతీపురం

రాష్ట్ర సాంఘిక సంక్షేమం శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ఈనెల 12న జిల్లా పర్యటనకు వస్తున్నారని ఇన్‌ఛార్జ్ జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఇ.అప్పన్న తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 10.30 గంటల వరకు సమీక్ష చేస్తారని చెప్పారు. అనంతరం స్థానిక కార్యక్రమాల్లో పాల్గొని, సాయంత్రం 5గంటలకు బయలుదేరుతారన్నారు.

ఆరోగ్య శాఖ మంత్రి ప్రకటన పట్ల హర్షం

ప్రజాశక్తి - కంటోన్మెంట్

రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ ఆర్ఎంపి వైద్యుల ట్రైనింగ్‌కు కమిటీ వేస్తామని చెప్పడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఉత్తరాంధ్ర గ్రామీణ సామాజిక వైద్యుల సంఘం జోనల్ అధ్యక్షులు సంగం జోషి తెలిపారు. గురువారం ఆ సంఘం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఆర్ఎంపిల ట్రైనింగ్‌పై ఒక కమిటీ వేస్తున్నామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జోనల్ కార్యదర్శి గెద్ద చిరంజీవి, జిల్లా అధ్యక్షులు కోట్ల పైడిరాజు, కార్యదర్శి కర్రి సత్యనారాయణ, కోశాధికారి గుప్త, ఉపాధ్యక్షులు మక్కువ రమణ, మహిళా విభాగం అధ్యక్షులు భవాని ఝాన్సీ పాల్గొన్నారు

ఇంటింటికీ సుపరిపాలన

విజయనగరంకోట : సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో దుప్పాడలో గురువారం టిడిఎ మండల కార్యదర్శి గంటా పోలి నాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలినాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తోందన్నారు.

నవధాన్యాలతో భూసారం

ప్రజాశక్తి - వేపాడ

నవధాన్యాలతో భూసారం పెరుగుతోందని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ ఎం.ఆనందరావు తెలిపారు. గురువారం ఆయన కెజిపూడి యూనిట్‌లో వేసిన నవధాన్యాలు ఫీల్డ్‌ను పరిశీలించి రైతులకు నవధాన్యాలు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నవధాన్యాల వల్ల రైతులకు ఎరువులకయ్యే ఖర్చు మిగులుతుందని, ఎటువంటి రసాయనిక పురుగు మందులూ వాడనవసరం లేదని చెప్పారు. భూములో జీవ వైవిధ్యం పెరిగి భూములు వివిధ రకాలపోషకాలు పెరగడం వల్ల ప్రధాన పంటకు అవసరమైన పోషకాలను భూమి ద్వారా అందుతోందన్నారు.బొద్దాంలో వి.రామలక్ష్మి పొలంలో 30 రకాల విత్తనాలు 25 కేజీల నవధాన్యాలు పంటలో పంట కోత ప్రయోగం చేశారు. కొండగంగుబూడి గ్రామంలో సభల్ ప్రాజెక్టు ద్వారా నిర్మించిన రాతి కట్టలను క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అడవుల పెంపకంలో భాగంగా సుస్థిర వ్యవసాయ కేంద్రం ద్వారా రైతులకు వేపనూనె, వర్మి కంపోస్ట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం రీజనల్ కోఆర్డినేటర్ వెంకటరావు, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ ఈశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ పెంటయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన రైతులకు నవధాన్యాల సాగుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు